# ఎంత గొప్ప మనసో..

- నిరుపేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహాయం
- 44 మంది ఆర్యవైశ్య నిరుపేద విద్యార్థులకు చేయూత
- శ్రీ వాసవి ఆర్యవైశ్య వివాహ సహాయ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2.31లక్షలు సహాయం
- ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం
- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు దారా రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**

శ్రీ వాసవి ఆర్యవైశ్య వివాహ సహాయ ట్రస్ట్ గొప్ప మనసు చాటుకుంది. పాల్వంచ వాసవి కళ్యాణ మండపంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య వివాహ సహాయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలైన ఆర్యవైశ్యులకు విద్యకు ట్రస్ట్ సభ్యులు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో 9 మండలాలు 44 మంది ఆర్యవైశ్య విద్యార్థులకు చెందిన నిరుపేదలకు 2,31,000 రూపాయలు అందజేశారు. ఈ ట్రస్టు ద్వారా గత పది సంవత్సరాల నుండి నిరుపేద విద్యార్థులకు సుమారు 15 లక్షల రూపాయలు ట్రస్ట్ సభ్యులు ఇప్పటివరకు అందజేశారు. రాబోయే కాలంలో ఇంకా ఆర్యవైశ్య నిరుపేద విద్యార్థులకు, వివాహం చేసుకొనుటకు చదువుకునే పేద ఆర్థిక సహాయం చేసేందుకు ట్రస్ట్ ముందంజలో ఉంటుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ ట్రస్టు ద్వారా పలువురు దాతలు ఆర్థిక సహాయం అందించారు. ఈ ట్రస్టు ఇప్పటివరకు 30 లక్షల రూపాయలు సమకూర్చుకుందని, రాబోయే కాలంలో మరి కొంతమంది పేదలకు ఆర్థిక సహాయం అందించి తోడ్పాటు అందించేందుకు వాసవి ఆర్యవైశ్య వివాహ సహాయ ముందు ఉంటుందని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.

అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు దారా రమేష్ మాట్లాడుతూ.. శ్రీ వాసవి ఆర్యవైశ్య వివాహ సహాయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇంత మంచి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు దారా రమేష్, దారా ధీరజ్, తల్లాడ ఉపేందర్ ఆర్యవైశ్య జిల్లా వైస్ ప్రెసిడెంట్. కూర శ్రీధర్ వాణిజ్య విభాగ్ చైర్మన్,చారు గుండ్ల దేవి ప్రసాద్ శ్రీ వాసవి ఆర్యవైశ్య సహాయ ట్రస్ట్ సభ్యులు, కార్యదర్శులు ఆర్య వైశ్యులు నిరుపేద విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







## దివ్యాంగురాలికి కొల్లి ఫౌండేషన్ చేయూత

- బ్యాటరీ ట్రైసైకిల్ అందజేసిన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి

**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పాత పాల్వంచ వాసి బాబూరి గీత దివ్యాంగురాలు, వీరిది చాలా నిరుపేద కుటుంబం. వారి కుమారుడు కూడా 22 సంవత్సరాలు వచ్చిన తర్వాత సరిగా నడవలేక పోవడంతో కుటుంబ భారాన్ని మొత్తం ఆమె మోస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నారు. ఈ విషయం కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పన దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన కల్పన చౌదరి 40 వేల రూపాయల ఆర్థిక సహాయంతో బ్యాటరీ ట్రైసైకిల్‌ను అందించడం జరిగింది. ఈ ట్రైసైకిల్‌ను ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి చేతుల మీదుగా ఆదివారం అందజేయడం జరిగింది. కాగా కష్టాల్లో ఉన్న తమ కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకుని చేయూతనందించిన కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పన చౌదరిని, ట్రస్ట్ సభ్యులను గీత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లానాయక్, హరినాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.





## ముమ్మరంగా బిజేపి సభ్యత్వ నమోదు

**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆకుల రాజేష్ మరియు బిజెపి జిల్లా సభ్యత్వ కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు మండల లో లాలు తండా గ్రామంలో సభ్యత్వ నమోదు చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్రాంతి లేకుండా భారత దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మధ్యతరగతి అని తేడా లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని ఒక అగ్రగామిగా ఇస్తున్నటువంటి మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా ప్రతి ఒక్క భారతీయుడు నిల్వాలని భారతీయ జనతా పార్టీకి మద్దతు 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు ఇవ్వాలని తద్వారా మన దేశాన్ని ధర్మాన్ని కాపాడుకోవచ్చని మన దేశంలో కొన్ని శక్తులు దేశాన్ని ముక్కలుగా విభజించాలని చూస్తున్నాయని అవి గమనించి మనం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉన్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతు ఇచ్చి అభివృద్ధిని చేసుకోవాల్సిన బాధ్యత ఉన్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తేజావత్ దినేష్ శివకృష్ణ గణేష్ ప్రవీణ్ సాయి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




# కళ్లోజికి మనోధైర్యం కల్పించిన అల్లం నారాయణ

**- కళ్లోజి జయమ్మ చిత్ర పటానికి ఘన నివాళి**

**కొత్తగూడెం, అక్టోబర్20(కెరటం ప్రతినిధి)**

తన తల్లిని కోల్పోయి శోకసంద్రంలో ఉన్న సీనియర్ జర్నలిస్టు, టియూడబ్ల్యూజే టిజేఎఫ్ హెచ్-143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కళ్లోజి శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్ - 143 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి, హైదరాబాద్ సిటి ప్రెసిడెంట్ యోగి, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణకుమార్ మనోధైర్యం కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురం గ్రామంలోని కళ్లోజి శ్రీనివాస్ నివాసంలో కళ్లోజి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం కళ్లోజి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చంద్ర నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, మన తెలంగాణ స్టాఫర్ క్రాంతి కుమార్, సూర్య సీమకుర్తి రామకృష్ణ, ప్రజాజ్యోతి అశోక్, కెరటం శ్యామ్, జనం సాక్షి పురుషోత్తం, చింతల చిరంజీవి, కాకటి బాబు, చదలవాడ సూరి, బాలు, మొగిలి, డాక్టర్ తరుణ్, ప్రేమ్ సాగర్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

